క్లుప్తంగా

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఏలేశ్వరం: శ్రీక్రోధి నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలో మంగళవారం తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. స్థానిక షిర్డీనగర్‌లో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో బీజేపీ నేత ఉమ్మిడి వెంకట్రావు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 38వ తెలుగు క్యాలెండర్ ఆవిష్కరించామన్నారు. కార్యక్రమంలో దవులూరి సత్యనారాయణ, దవులూరి పరమేశ్వరీ, కీలు సత్యనారాయణ, కీలు అన్నవరం, కీలు దేవి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే పవిత్ర గ్రంథం



ఉన్నత పాఠశాలలో జరిగిన అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సిబ్బంది

జగ్గంపేట: దాదా సాహెబ్ రచించిన రాజ్యాంగమే పవిత్ర గ్రంథమని జగ్గంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీవీఎస్ రంగారావు అన్నారు. ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన అంబేడ్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి ఇరువురు జయంతి సందర్భంగా ఆర్‌పీఎఫ్ రాష్ట్ర నాయకులు పులి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారావు విచ్చేశారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, నేతలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



మహిళలకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

జగ్గంపేట: అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా జగ్గంపేట జేవీఆర్ కాంప్లెక్స్‌లో అగ్నిమాపక సిబ్బంది ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలకు అగ్ని ప్రమాదాలు జరిగే తీరు వాటి నుంచి బయటపడేందుకు చేపట్టాల్సిన చర్యలు గురించి అవగాహన కల్పించారు. గ్యాస్ సిలెండర్లకు నిప్పు అంటుకుంటే వాటిని ఎలా అదుపు చేయాలో మహిళలతో ప్రత్యక్షంగా చేయించారు. ఎలక్ట్రికల్ షార్టు సర్క్యూట్ వల్ల జరిగే ప్రమాదల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి లక్ష్మణరావు, సిబ్బంది, అపార్టుమెంట్ మహిళలు పాల్గొన్నారు.


ఉపాధ్యాయినులకు ఘన సత్కారం



ఉపాధ్యాయులకు సత్కరిస్తున్న ఎంఈఓ రాజబాబు తదితరులు

ప్రత్తిపాడు: స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పదవీ విరమణ పొందిన ఇద్దరు ఉపాధ్యాయులకు గురువారం ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. మండలంలోని పెద్దిపాలెం ఎంపీయూపీ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ డి.రేమల, ఉత్తరకంచి మెయిన్ ఎంపీపీ పాఠశాలలో పీఎస్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న ఎంటీవీ విజయలక్ష్మి పదవీ విరమణ పొందారు. వారికి మండల విద్యాశాఖాధికారులు వి.రాజబాబు, వై.అచ్చిరాజు, యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పూలమాలలతోనూ, శాలువాలతోనూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కోడి శ్రీనివాసరావు, ఆర్.రామలింగేశ్వరరావు, ఎస్వీ సూర్యనారాయణ, జీఎస్ ప్రసాదబాబు, ఎంవీ రమణ, డి.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు 24 బస్తాల దిగుబడి



ఇండుగపల్లిలో పంటకోత ప్రయోగం చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

కోటనందూరు: ఇండుగపల్లిలో వరిలో పంట కోత ప్రయోగం మంగళవారం నిర్వహించారు. ఏఎస్ఓ వామనమూర్తి పర్యవేక్షణలో రైతు పల్లి స్వామినాయుడు పొలంలో వీఏఏ అశ్విని ఈ ప్రయోగం చేశారు. సన్నరకం వరి (ఎంటీయూ 1121 రకం)లో 5/5 మీటర్ల విస్తీర్ణంలో పంటను నూర్చి తూకం వేయగా 11.10 కేజీల దిగుబడి వచ్చింది. ఈ సందర్భంగా ఏఎస్ఓ వామనమూర్తి మాట్లాడుతూ పంటకోత ప్రయోగం ఆధారంగా ఈ ఏడాది రబీలో సన్న ధాన్యం ఎకరాకు 24 బస్తాల దిగుబడి రానున్నట్టు గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ సాయి, రైతులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయం ఖాయం

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు
- గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



ఎస్ అగ్రహారంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు



ములగపూడిలో పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు

రౌతులపూడి: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయ ఢంకా మోగించి, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ప్రత్తిపాడు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గంగవరం, ఎస్.అగ్రహారం గ్రామాల్లో ఆయన పార్టీశ్రేణులతో కలసి ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాలు వివరించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా అండగా ఉండాలని అన్నారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకులు కుడుపూడి భరత్, జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, పార్టీ ముఖ్యనేత వాసిరెడ్డి జమీలు, మండల వ్యవసాయ సలహాకమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, డీసీసీబీ డైరెక్టర్ పులి మదు, మండల కన్వీనర్ పోలుపర్తి తాతాజీ, సర్పంచులు సైపురెడ్డి కనకలక్ష్మి, సర్నం శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు కొల్లు పల్లయ్య, బొలిశెట్టి సత్యనారాయణ, మంతిన రామకృష్ణ, మంతిన పాపారావు, బత్తుల త్రిమూర్తులు, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివకుమారి, వైఎస్సార్ సీపీ కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు వి. సుజాత, రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి గుడాల రామకృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి 30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలోకి చేరిక

గడచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో బాటు, ఆయన అందిస్తున్న పారదర్శక సుపరిపాలనకు ఆకర్షితులై ములగపూడిలో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు మంగళవారం ప్రత్తిపాడు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సమక్షంలో చేరారు. గ్రామానికి చెందిన మేడసాని కూటయ్య, మానివెల్తి నూకరాజు, పిలకా రాజు బాబు, మానివెల్తి వీరబాబు, సేదులూరి కృష్ణ, గాది సత్తిబాబు, లింగంపర్తి నూకరాజు, తదితరులు వైఎస్సార్ సీపీలోకి చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

సీఎం జగన్‌కే మళ్లీ అధికారం



పేరవరంలో ఎన్నిక ప్రచారం చేస్తున్న వరుపుల రాజబాబు

ఏలేశ్వరం: వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టడం ఖాయమని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు తనయుడు రాజబాబు అన్నారు. పేరవరం గ్రామంలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి, గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌కు మళ్లీ పట్టం గట్టాలన్నారు. సీఎం జగన్ పాలనలో పేదలకు న్యాయం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బదిరెడ్డి గోవింద్, నాగులాపల్లి బాబ్జి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పకడ్బందీగా నామినేషన్ల స్వీకరణ

- ఆర్వో శ్రీనివాసరావు



తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులకు నామినేషన్ల పత్రాలను అందజేస్తున్న ఆర్వో శ్రీనివాసరావు

ప్రత్తిపాడు: నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటరి్నంగ్ అధికారి ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల నియమాలను ప్రతీ ఒక్కరూ తప్పక పాటించాలన్నారు. ఈ నెల నామినేషన్ల ప్రక్రియ 18వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని, 25వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలతో ముగుస్తుందన్నారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాలని, మిగిలిన వారు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ అభ్యర్థుల నామినేషన్‌ను అదే నియోజకవర్గ ఓటరు ప్రతిపాదించవచ్చని, ఇతరులు, గుర్తింపు పొందని రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయాలంటే అదే నియోజకవర్గంలోని పది మంది ఓటర్లు ప్రతిపాదించాలన్నారు. ప్రభుత్వ సెలవుల రోజుల మినహా రోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. నామినేషన్ల సమయంలో ఆర్వో కార్యాలయ గేట్ నుంచి 100 మీటర్ల వరకే మూడు వాహనాలకు, గేట్ నుంచి అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, తప్పుల్లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ర్యాలీలు, సభలు, ప్రచారాలకు అనుమతులు పొందాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ శ్రీనివాసరావు కోరారు. ఈసమావేశంలో రాజకీయ పార్టీల నాయకులకు ఒక్కొక్క నామినేషన్ సెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం తహసీల్దార్లు ఎస్.నరసింహరావు, వై.రంగారావు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ టి.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకురాలు బెహరా లక్ష్మీ ప్రసన్న, ఇతర పార్టీల నాయకులు శింగిలిదేవి సత్తిరాజు, ధరణాలకోట శ్రీను, నీరుకొండ సత్యనారాయణ, కొండపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు



ప్రత్తిపాడులోని మునసబు గారి రామాలయంలో సీతారాముల పరివారం

తుని రూరల్: మండలంలో సీతారాముల కల్యాణం నిర్వహించేందుకు రామాలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి. బుధవారం ఉదయం 10.10 గంటలకు సాంప్రదాయబద్ధంగా శ్రీరామచంద్రమూర్తికి, సీతాదేవికి అర్చకులు వివాహం చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పానకం పంపిణీ, అన్నసంతర్పణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కుమ్మరిలోవ తపోవనం ఆశ్రమంలో పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం నిర్వహించనున్నారు. ఎస్.అన్నవరం, కొత్త సూరవరం, జగన్నాథగిరి, లోవకొత్తూరు, వి.కొత్తూరు, ఎస్.చామవరం, వల్లూరు, హంసవరం, టి.తిమ్మాపురం తదితర గ్రామాల్లో కల్యాణోత్సవాలు నిర్వహిస్తున్నారు.

తొండంగి: మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలకు రామాలయాలను సిద్ధం చేశారు. రావికంపాడులో ఏటా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, కల్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తొండంగి, శృంగవృక్షం, ఎ.కొత్తపల్లి, గోపాలపట్నం, వేమవరం, ఎ.వి.నగరం, పెరుమాళ్లపురం తదితర గ్రామాల్లో రామాలయాలను ముస్తాబు చేశారు.

ప్రత్తిపాడు: శ్రీరామ నవమి వేడుకలకు సర్వం సిద్ధమయ్యాయి. పల్లెల్లో రామ కోవెలలు ముస్తాబయ్యాయి. ఆలయాల ముంగిట చలువ పందెళ్లు వెలశాయి. గురువారం జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు వివిధ రామాలయ కమిటీలు సన్నాహాలు పూర్తి చేశాయి. మండలంలో ప్రత్తిపాడు, ఏలూరు, చినశంకర్లపూడి, పెదశంకర్లపూడి, లంపకలోవ, టి.రాయవరం, పి.జగన్నాథపురం తదితర గ్రామాల్లో కల్యాణ వేడుకలకు రామాలయాలకు తోరణాలు కట్టారు. స్థానిక నరేంద్రగిరిపై ఉన్న శ్రీరామ నామ క్షేత్రంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

వైఎస్సార్ సీపీలో వంద మంది చేరిక



వేములపాలెంలో వైఎస్సార్ సీపీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు, పార్టీ నేత ముత్యాల సతీష్

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని వేములపాలెం, వంతాడ గ్రామాలకు చెందిన 100 మంది సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు, పార్టీ నేత ముత్యాల సతీష్ వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై టీడీపీని వీడి/వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గుడాల రామకృష్ణ, ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, పార్టీ మండల కన్వీనర్ రామిశెట్టి బులిరామకృష్ణ, అన్నవరం ట్రస్టుబోర్డు సభ్యుడు దళే చిట్టిబాబు, జల్లిగంపల ప్రభాకరరావు, కొయ్య గోవిందు, తుట్టా ఈశ్వరరావు, తుట్ట లక్ష్మణరావు, ఉల్లి తాతారావు గంగరాజు, ఉల్లి అప్పన్న, ఉల్లి నాగరాజు, ఉల్లి లవకుశలు, ఉల్లి లక్ష్మీ, ఉల్లి గంగ, మాదే కుశలమ్మ, కొత్తూరు సూరిబాబు, పాగే నుకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి ప్రజా మద్దతు

- తోట నరసింహం తనయుడు తోట రాంజీ
- కామరాజుపేటలో రెండో రోజూ జోరుగా ఎన్నికల ప్రచారం



కామరాజుపేటలో ప్రచారం చేస్తున్న తోట నరసింహం తనయుడు తోట రాంజీ

గోకవరం: ఐదేళ్ల కాలంలో సంక్షేమమే ధ్యేయంగా పని చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే ప్రజా ఆశీస్సులు సంపూర్ణంగా ఉన్నాయని ఆ పార్టీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు తోట రాంజీ అన్నారు. కామరాజుపేట గ్రామంలో రెండో రోజు మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచారానికి ప్రజల వద్ద నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు సుంకర వీరబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, జోనల్ ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, వైస్ ఎంపీపీ గోకాడ చిట్టిబాబు, నాయకులు సమ్మెటి నాని, సుంకర వెంకటరమణ, పైలా కళ్యాణ్, జాజుల ప్రసాద్, శింబోతుల శ్రీను, గొంతెన అర్జునరావు, గంద్రెడ్డి త్రిమూర్తులు, నున్నం రాంబాబు, మజ్జూరి అప్పారావు, నీలం ధర్మరాజు, ముక్కా అప్పారావు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నీలాద్రిరావుపేటలో ఎన్నికల ప్రచారం

గండేపల్లి: నీలాద్రిరావుపేటలో అసెంబ్లీ అభ్యర్థి తోట నరసింహం సతీమణి వాణి, ఆమె కోడలు శ్రీనిధితో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్లూరి మధు, గ్రామ సర్పంచ్ ములంపాక సురేష్, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ రామకుర్తి మూర్తి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఒబిణ్ని వీరబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకి శ్రీను, యర్రంపాలెం జేసీఎస్ గ్రామ కన్వీనర్ నిమ్మలపూడి శ్రీహరి, పార్టీ నేతలు పాలచర్ల వెంకన్న చౌదరి, మోహన్, రఘు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సీఎం జగన్‌తోనే సాధ్యం



పట్టణం రాజీవ్ గృహకల్పలో ప్రచారం చేస్తున్న శంకర్ మల్లిక్, సీపీ సుధారాణి




తుని పట్టణంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శంకర్ మల్లిక్, సీపీ సుధారాణి

తుని: పేదల ఆర్థిక స్థితిగతులను సమూలంగా మార్చాలన్న తపనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు దాడిశెట్టి శంకర్ మల్లిక్ అన్నారు. మంగళవారం సాయంత్రం మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణితో కలిసి పట్టణంలోని రాజీవ్ గృహకల్పలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలతో కలిగిన ప్రయోజనాలను వివరించారు. పేదలకు పెత్తందార్లుకు మధ్య జరుగుతున్న ఎన్నికల సమరంలో వైఎస్సార్ సీపీకి అండగా నిలివాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాజాను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ తుని నియోజకవర్గం అధ్యక్షుడు ఏలూరి బాలు,తుని పట్టణశాఖ పార్టీ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, జేసీఎస్ కన్వీనర్ పామర్తి మహేష్, వార్డు కౌన్సిలర్ వాసంశెట్టి శ్రీనివాసరావు, శిల్పరశెట్టి జగన్మోహన్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

తెలుగు క్యాలెండర్ పంపిణీ

తుని: ప్రముఖ ఆధ్యాత్మిక గురువు ఆచార్య ప్రబోధానంద యోగేశ్వర ఆశీస్సులతో తెలుగు ఉగాది క్యాలెండర్‌ను రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి తనయుడు దాడిశెట్టి శంకర్ మల్లిక్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణిలకు అందజేశామని ఇందూ జ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు శాంతి రాజు తెలిపారు. మంగళవారం పట్టణంలోని రాజీవ్ గృహకల్ప సముదాయం వద్ద నాయకులకు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, ప్రబోధ సేవా సమితి ప్రతినిధులు నాగేశ్వరరావు, సోమినాయుడు, శ్రీనివాస్, జలంధర్, సత్యవతి, రమాదేవి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజుబాబు

శంఖవరం: శంఖవరంలో కార్యకర్తలతో ఎంపీపీ పర్వత రాజుబాబు సమావేశం నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు, కాకినాడ పార్లమెంట్ ఎంపిప అభ్యర్థి చలమశెట్టి సునీల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతి కార్యకర్త గ్రామ గ్రామాన వైఎస్సార్ సీపీ సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఈ నెల 19న ప్రత్తిపాడులో ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు నామినేషన్ దాఖలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. పిఠాపురం నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు గౌతు నాగు, సర్పంచ్‌లు కూనిశెట్టి మాణిక్యం, ఈగల విజయదుర్గ, సకురు గుర్రాజు, మండల కన్వీనర్ నరాల శ్రీను, ఎంపీటీసీ దడాల సతీష్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఈగల అప్పారావు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సమావేశం

తుని: తుని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చిలుకోటి పాండురంగారావుతో కలిసి కాకినాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఎంఎం పళ్లంరాజు మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాంటే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మహిళా అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు అభ్యర్థి వరుపుల సుబ్బారావు కుమార్తె రాజ్యలక్ష్మి
- ధర్మవరంలో ఎన్నికల ప్రచారం



ధర్మవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వరుపుల సుబ్బారావు కుమార్తె రాజ్యలక్ష్మి

ప్రత్తిపాడు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో మహిళా అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు కుమార్తె రాజ్యలక్ష్మి అన్నారు. ధర్మవరంలో మంగళవారం ఆమె పర్వత జానకీదేవితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగనన్నను మళ్లీముఖ్యమంత్రిగా ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావును, ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బెంతుకుర్తి సుశీల, సొసైటీ చైర్మన్ జువ్వల బాబులు, ఎంపీటీసీ జువ్వల సుజాత, పార్టీ విద్యార్థి విభాగం నాయకురాలు బెహరా రాజరాజేశ్వరి, పార్టీ నాయకులు జువ్వల చినబాబు, దొరబాబు, బొల్లు నాని, పర్వత వివేక్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అన్ని వర్గాల ప్రజల మద్దతు



లింగంపర్తిలో వరుపులకు సంఘీభావం తెలుపుతున్న అన్నవరం గ్రామస్తులు

ఏలేశ్వరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అన్నివర్గాల ప్రజల మద్దతు ఉందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. లింగంపర్తి గ్రామంలో ఆయన ఇంటి వద్ద మంగళవారం శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన సరమర్ల మధు, సరమర్ల చంద్రరావుతో పాటు పలువురు వరుపులకు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతిపక్షాలు సీఎం జగన్‌పై ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సీఎం జగన్‌పాలనలో సంక్షేమ పథకాలు అందని అర్హులు లేరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు, నరాల శ్రీను, గౌతు నాగు, వాసిరెడ్డి జమీలు, ఆచంట వెంకటేశ్వరరావు, బలువు రాంబాబు పాల్గొన్నారు.

రేపు మెగా రక్తదాన శిబిరం

తొండంగి: వేమవరంలో శ్రీస్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్టు ఆ సంస్థ వ్యవస్థాపకుడు నేమాల శ్రీనివాసరావు తెలిపారు. స్ఫూర్తి ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.



రాజీనామా పత్రాలతో ఎ.మల్లవరం వలంటీర్లు

రౌతులపూడి: నిస్వార్థం ప్రజలకు సేవలందిస్తుంటే ప్రతిపక్షాలు వేధిస్తుండడంతో ఎ.మల్లవరంలో 12 మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. గడచిన ఐదేళ్లలోను తమను గోనెసంచులుమోసుకునే వారమని, దొంగలుగాను చిత్రీకరించడమే కాకుండా తామందరినీ మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, మరి కొంత మంది దుష్టశక్తులు చేసిన ప్రచారాలకు తీవ్రమనస్థాపనకు గురయ్యామని వలంటీర్లు అన్నారు.

వలంటీర్ల రాజీనామా



పేరవరంలో మూకుమ్మడిగా రాజీనామాలు చేసిన వలంటీర్లు

ఏలేశ్వరం: ప్రజలకు సేవలు అందిస్తున్న తమపై ఎన్నికల కమిషన్‌కు ప్రతిపక్షాలు ఫిర్యాదుచేయడాన్ని నిరసిస్తూ మంగళవారం పేరవరంలోని వలంటీర్లు రాజీనామా చేశారు. ఆ మేరకు గ్రామ కార్యదర్శి మంజుభార్గవికి సచివాలయ పరిధిలోని వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను అందజేశారు.



ప్రత్తిపాడు ఎంపీడీఓ డేవిడ్‌రాజ్‌కు రాజీనామాలు సమర్పిస్తున్న వలంటీర్లు

15 మంది వలంటీర్ల రాజీనామా

ప్రత్తిపాడు: చినశంకర్లపూడి గ్రామానికి చెందిన 15 మంది వలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్ డేవిడ్ రాజ్‌కు అందజేశారు.

ఇంటర్ పరీక్షల్లో సత్తాచాటిన కేజీబీవీ విద్యార్థిని కుసుమ



కుసుమను అభినందిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి రమేష్

తొండంగి: వాకదారిపేట కేజీబీవీ విద్యార్థిని పక్కుర్తి కుసుమ ఇంటర్ పరీక్షల్లో హెచ్‌ఈసీ గ్రూప్‌లో రాష్ట్ర స్థాయి అత్యధిక మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచి సత్తాచాటింది. తుని మండలం సీతయ్యపేటకు చెందిన కుసుమ తండ్రి ఈశ్వరరావు లారీ డ్రైవర్‌గా చేస్తూ కుటుంబాన్ని పోషించే వారు. కొద్ది నెలల క్రితం లారీ ప్రమాదంలో మృతి చెందాడు. ఇంటర్ పరీక్షలకు 15 రోజుల ముందే ఈ సంఘటన జరిగింది. ప్రతికూల పరిస్థితుల్లో కుమిలిపోకుండా కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎం.రాజేశ్వరీ, ఇతర ఉపాధ్యాయులు ధైర్యం చెప్పడంతో కుసుమ మొక్కవోని దీక్షతో పరీక్షలకు సిద్ధమైంది. పట్టుదలతో ఇంటర్ ద్వితీయ సంవత్సరం హెచ్‌ఈసీ గ్రూపులో 841/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలోనిలిచింది. ఈసందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి రమేష్, జీసీడీజీ పి.ఉమామహేశ్వరి, కేజీబీవీ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, తల్లి లోవలక్ష్మి, అక్క లోవదుర్గ అభినందించారు.